Assembles Of The Living Elohim (1. Tim 3:15) India Presents............

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01**
Valid upto 12/2009 Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**

To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph : 98493 85038

Volume : 13 NISAN - ZIV 5770 (April 2009) Pages:4 Issue 136

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

## లేవీయకాండము 23 వ అధ్యాయము + యెహోషువ 5: 10-12 లోని సత్యము

**లేవి 23:1** మరియు యావె మోషేకు ఈలాగు సెలవిచ్చెను **2.**నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము- మీరు చాటింపవలసిన యావె నియామక కాలములు ఇవే; ఈ కాలములయందు మీరు
పరిశుద్ధసమాజములుగా కూడవలెను; **3.**నా నియామక కాలములు ఇవి. ఆరు దినములు పనిచేయవలెను; వారము వారము ఏడవ దినము విశ్రాంతిదినము; అది పరిశుద్ధసమాజపు దినము. అందులో
మీరు ఏ పనియైనను చేయకూడదు. మీ సమస్త నివాసములయందు అది యావె నియమించిన విశ్రాంతి దినము.

| **1వ రోజు**<br>యోమ్ రిషోన్<br>(ఆదివారము) | | **2వ రోజు**<br>యోమ్ షనీ<br>(సోమవారము) | | **3వ రోజు**<br>యోమ్ ష్లెని<br>(మంగళవారము) | | **4వ రోజు**<br>యోమ్ రెవీ<br>(బుధవారము) | | **5వ రోజు**<br>యోమ్ కమిషి<br>(గురువారము) | | **6వ రోజు**<br>యోమ్ షెషి<br>(శుక్రవారము) | | **7వ రోజు**<br>**యోమ్ షబ్బాత్**<br>**(శనివారము)** | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు |

**4.**ఇవి యావె నియామక కాలములు, నియమించిన కాలములనుబట్టి మీరు చాటింపవలసిన పరిశుద్ధసమాజపు దినములు ఇవి. **5.**మొదటినెల పదునాలుగవ దినమున సాయంకాలమందు యావెకు
పస్కాపండుగ జరుగును. **6.**ఆనెల పదునైదవ దినమున యావెకు పొంగని రొట్టెల పండుగ జరుగును; ఏడు దినములు మీరు పొంగని వాటినే తినవలెను **7.**మొదటి దినమున మీరు పరిశుద్ధసమాజముగా
కూడవలెను. అందులో మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. **8.**ఏడు దినములు మీరు యావెకు హోమార్పణము చేయవలెను. ఏడవ దినమున పరిశుద్ధసమాజముగా కూడవలెను. అందులో
మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదని వారితో చెప్పుము.

| నీసాన్ 14<br>**పస్కా** | | నీసాన్ 15<br>**పు.రొ.ప-1** | | నీసాన్ 16<br>**పు.రొ.ప-2** | | నీసాన్ 17<br>**పు.రొ.ప-3** | | నీసాన్ 18<br>**పు.రొ.ప-4** | | నీసాన్ 19<br>**పు.రొ.ప-5** | | నీసాన్ 20<br>**పు.రొ.ప-6** | | నీసాన్ 21<br>**పు.రొ.ప-7** | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు | రాత్రి | పగలు |
| | | **పరిశుద్ధ సమాజపు దినము** | | | | | | | | | | | | **పరిశుద్ధ సమాజపు దినము** | |

**9.**మరియు యావె మోషేకు ఈలాగు సెలవిచ్చెను **10.**నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము -నేను మీ కిచ్చుచున్న దేశమున మీరు వచ్చి దాని పంటను కోయునప్పుడు మీ మొదటి పంటలో ఒక
పనను యాజకుని యొద్దకు తేవలెను. **11.**యావె మిమ్ము నంగీకరించునట్లు అతడు యావె సన్నిధిని ఆ పనను అల్లాడింపవలెను. విశ్రాంతిదినమునకు మరుదినమున యాజకుడు దానిని అల్లాడింపవలెను.
**12.**మీరు ఆ పనను అర్పించుదినమున నిర్దోషమైన యేడాది పొట్టేలును యావెకు దహనబలిగా అర్పింపవలెను **13.**దాని నైవేద్యము నూనెతో కలిసిన రెండు పదియవ వంతుల గోధుమపిండి. అది యావెకు
ఇంపైన సువాసనగల హోమము. దాని పానార్పణము ముప్పావు ద్రాక్షారసము. **14.**మీరు మీ ఎలోహింకి అర్పణము తెచ్చువరకు ఆ దినమెల్ల మీరు రొట్టె యేమి పేలాలేమి పచ్చని వెన్నులేమి తినకూడదు.
ఇది మీ తరతరములకు మీ నివాసస్థలములన్నిటిలో నిత్యమైన కట్టడ. **15.**మీరు విశ్రాంతిదినమునకు మరునాడు మొదలుకొని, అనగా అల్లాడించు పనను మీరు తెచ్చినదినము మొదలుకొని యేడు వారములు
లెక్కింపవలెను; లెక్కకు తక్కువ కాకుండా ఏడు వారములు ఉండవలెను. **16.**ఏడవ విశ్రాంతిదినము మరుదినము వరకు మీరు ఏబది దినములు దినములు లెక్కించి యావెకు క్రొత్తఫలముతో నైవేద్యము
అర్పింపవలెను. **17.**మీరు మీ నివాసములలో నుండి తూములో రెండేసి పదియవవంతుల పిండిగల రెండు రొట్టెలను అల్లాడించు అర్పణముగా తేవలెను. వాటిని గోధుమపిండితో చేసి పులియబెట్టి
కాల్చవలెను. అవి యావెకు ప్రథమఫలముల అర్పణము. **18.**మరియు మీరు ఆ రొట్టెలతో నిర్దోషమైన యేడు ఏడాది మగ గొఱ్ఱెపిల్లలను ఒక కోడెదూడను రెండు పెద్ద పొట్టేళ్ళను అర్పింపవలెను. అవి వారి
నైవేద్యములతోను వారి పానార్పణములతోను దహనబలియై యావెకు ఇంపైన సువాసనగల హోమమగును. **19.**అప్పుడు మీరు మేకలలో ఒక పోతును పాపపరిహారార్థబలిగా అర్పించి రెండు ఏడాది
గొఱ్ఱెపిల్లలను సమాధానబలిగా అర్పింపవలెను. **20.**యాజకుడు ప్రథమఫలముల రొట్టెలతో వాటిని ఆ రెండు పొట్టేళ్లను యావె సన్నిధిని అల్లాడింపవలెను. అది యావెకు ప్రతిష్ఠింపబడినవై యాజకునివగును.
**21.**ఆనాడే మీరు పరిశుద్ధసమాజముగాకూడవలెనని చాటింపవలెను. అందులో మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. ఇది మీ సమస్తనివాసములలో మీ తరతరములకు నిత్యమైన కట్టడ.

Continued from 2nd page

### 2009 పస్కాకు ఆహ్వానము

2009 పస్కా (రక్షకుని రాత్రి భోజనము) ఏప్రిల్ 7 మంగళవారం సాయంత్రం (అనగా 8 బుధవారం) జరుగును. కావున అందరూ 7వ తారీఖు ఉదయమునకే రావలసినదిగా కోరుచున్నాము. ముఖ్యంగా బాప్తీస్మము తీసుకునేవారు సకాలమునకే వచ్చి తీసుకోవలసినదిగా కోరుచున్నాము.

సహో. శామ్ డానియెల్ గారు **IPS** (చెన్నై) బైబిలు లోని ప్రవచనములను ముఖ్యంగా దానియేలు-ప్రకటన గ్రంథములలోని ప్రవచనములన్నియు బోధించుదురు గనుక అందరూ తప్పక విచ్చేసి బైబిలులోని లోతైన మర్మములను తెలిసికొని అనేకులకు దీవెనకరముగా ఉండాలని కోరుచున్నాము.

పస్కా, పులియని రొట్టెల పండుగ దినములు 8రోజులు మలికిపురం లోనే జరుగును గనుక ఈ పరిచర్యను ప్రేమించి సహకరించుచున్న సహోదర సహోదరీలు మీ ప్రేమపూర్వకమైన కానుకలను, దశమభాగములను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. సహకరించండి. అనేకులకు ఆదర్శప్రాయంగా ఉండండి. ..........................................................................................యషువ మెస్సీయ పరిచర్యలో ఎడిటర్ & స్టాఫ్

Isaac E. Kusuma
**Online A/C No. 10664134898**
Bank Code 0885
SBI, Narsapur W.G.Dt.,

Isaac E. Kusuma
**Online A/C No. ABG 1028**
Bank Code 0361
Andhra Bank,
Malikipuram E.G.Dt.,

| 1వ దినము యోమ్ రిఫోన్ (ఆదివారము) | 2వ దినము యోమ్ షనీ (సోమవారము) | 3వ దినము యోమ్ ష్లెనీ (మంగళవారము) | 4వ దినము యోమ్ రెవీ (బుధవారము) | 5వ దినము యోమ్ కమిషి (గురువారము) | 6వ దినము యోమ్ షెషి (శుక్రవారము) | 7వ దినము యోమ్ సబ్బాత్ (శనివారము) |
|---|---|---|---|---|---|---|
| | | | | | | విశ్రాంతిదినము |
| 1 వనను అల్లాడించు దినము | 2 | 3 | 4 | 5 | 6 | 7 1వ వారవు విశ్రాంతి దినము |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 2వ వారవు విశ్రాంతి దినము |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 3వ వారవు విశ్రాంతి దినము |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 4వ వారవు విశ్రాంతి దినము |
| 29 | 30 | 31 | 32 | 33 | 34 | 35 5వ వారవు విశ్రాంతి దినము |
| 36 | 37 | 38 | 39 | 40 | 41 | 42 6వ వారవు విశ్రాంతి దినము |
| 43 | 44 | 45 | 46 | 47 | 48 | 49 7వ వారవు విశ్రాంతి దినము |
| 50 ప్రధమ ఫలముల పండుగ | | | | | | |

**22.**మీరు మీ పంటచేను కోయునప్పుడు నీ పొలము యొక్క ఓరలను పూర్తిగా కోయకూడదు, నీ కోతలో రాలిన పరిగెను ఏరుకొనకూడదు, బీదలకును పరదేశులకును వాటిని విడిచి పెట్టవలెను; నేను మీ ఎలోహీంనైన యావెను.
**23.**మరియు యావె మోషేకు ఈలాగు సెలవిచ్చెను **24.**నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము– ఏడవ నెలలో మొదటి దినము మీకు విశ్రాంతిదినము. అందులో జ్ఞాపకార్థశృంగధ్వని వినినప్పుడు మీరు పరిశుద్ధసమాజముగా కూడవలెను. **25.**అందులో మీరు జీవనోపాధియైన ఏపనియు చేయుట మాని యావెకు హోమము చేయవలెను.

| ఏడవ నెల 1 జ్ఞావకార్థశృంగధ్వని | |
|---|---|
| రాత్రి | పగలు |

**26.**మరియు యావె మోషేకు ఈలాగు సెలవిచ్చెను – **27.**ఈ యేడవ నెల పదియవ దినము పాపము నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్థ దినము; అందులో మీరు పరిశుద్ధసమాజముగా కూడవలెను. మిమ్మును మీరు దు:ఖపరచుకొని యావెకు హోమము చేయవలెను. **28.**ఆ దినమున మీరు ఏ పనియు చేయకూడదు; మీ ఎలోహీమైన యావె సన్నిధిని మీరు మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసికొనుటకై అది ప్రాయశ్చిత్తార్థ దినము. **29.**ఆ దినమున తన్ను తాను దు:ఖపరచుకొనని ప్రతివాడు తన ప్రజలలోనుండి కొట్టివేయబడును. **30.**ఆ దినమున ఏపనియైనను చేయు ప్రతివానిని వాని ప్రజలలోనుండకుండ నాశనము చేసెదను. **31.**అందులో మీరు ఏ పనియ చేయకూడదు. అది మీ సమస్త నివాసములలో మీ తరతరములకు నిత్యమైన కట్టడ. **32.**అది మీకు మహా విశ్రాంతిదినము, మిమ్మును మీరు దు:ఖపరచుకొనవలెను. ఆ నెల తొమ్మిదవనాటి సాయంకాలము మొదలుకొని మరుసటి సాయంకాలము వరకు మీరు విశ్రాంతిదినముగా ఆచరింపవలెను.

| ఏడవ నెల 10 పావప్రాయశ్చిత్తార్థ దినము | |
|---|---|
| రాత్రి | పగలు |

**33.**మరియు యావె మోషేకు ఈలాగు సెలవిచ్చెను
**34.**నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము– ఈ యేడవ నెల పదునయిదవ దినము మొదలుకొని యేడు దినములవరకు యావెకు పర్ణశాలల పండుగను జరుపవలెను. **35.**వాటిలో మొదటి దినమున మీరు పరిశుద్ధసమాజముగా కూడవలెను. అందులో మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయ కూడదు.
**36.**ఏడు దినములు మీరు యావెకు హోమము చేయవలెను. ఎనిమిదవ దినమున మీరు పరిశుద్ధసమాజముగా కూడి యావెకు హోమార్పణము చేయవలెను. అది మీకు వ్రతదినముగా ఉండును. అందులో మీరు జీవనోపాధియైన యే పనియు చేయకూడదు.

| ఏడవ నెల-15 పర్ణశాలల పండుగ-1 | ఏడవ నెల-16 పర్ణశాలల పండుగ-2 | ఏడవ నెల-17 పర్ణశాలల పండుగ-3 | ఏడవ నెల-18 పర్ణశాలల పండుగ-4 | ఏడవ నెల-19 పర్ణశాలల పండుగ-5 | ఏడవ నెల-20 పర్ణశాలల పండుగ-6 | ఏడవ నెల-21 పర్ణశాలల పండుగ-7 | ఏడవ నెల-22 పర్ణశాలల పండుగ-8 వ్రతదినము |
|---|---|---|---|---|---|---|---|
| రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు |
| పరిశుద్ధ సమాజపు దినము | | | | | | | పరిశుద్ధ సమాజపు దినము |

**37.** యావె నియమించిన విశ్రాంతిదినములు గాకయు, మీరు దానములిచ్చు దినములు గాకయు, మీ మ్రొక్కుబడి దినములు గాకయు, మీరు యావెకు స్వేచ్ఛార్పణములిచ్చు దినములు గాకయు, యావెకు హోమద్రవ్యమునేమి దహన బలి ద్రవ్యమునేమి నైవేద్యమునేమి బలినేమి పానీయార్పణములనేమి అర్పించుటకై పరిశుద్ధసమాజపుదినములుగా మీరు చాటింపవలసిన యావె నియామక కాలములు ఇవి. **38.** ఏ అర్పణ దినమున ఆ అర్పణమును తీసుకుని రావలెను.

**39.** అయితే ఏడవ నెల పదునైదవ దినమున మీరు భూమి పంటను కూర్చుకొనగా ఏడు దినములు యావెకు పండుగ ఆచరింపవలెను. మొదటి దినము విశ్రాంతి దినము, ఎనిమిదవ దినము విశ్రాంతి దినము. **40.** మొదటి దినమున మీరు దబ్బపండ్లను ఈత మట్టలను గొంజిచెట్ల కొమ్మలను కాలువల యొద్దనుండి నిరవంజి చెట్లను పట్టుకొని ఏడు దినములు నీ ఎలోహీమైన యావె సన్నిధిని ఉత్సహించుచుండవలెను. **41.** అట్లు మీరు ఏటేట ఏడు దినములు యావెకు పండుగగా ఆచరింపవలెను. ఇది మీ తరతరములకు నిత్యమైన కట్టడ ఏడవ నెలలో దానిని ఆచరింపవలెను.

**42.** నేను ఐగుప్తుదేశములోనుండి ఇశ్రాయేలీయులను రప్పించినపుడు వారిని పర్ణశాలలో నివశింపచేసితినని మీ జనులు ఎరుగునట్లు ఏడు దినములు మీరు పర్ణశాలలో నివసింపవలెను. **43.** నేను మీ ఎలోహీమైన యావెను.

**44.** అట్లు మోషే ఇశ్రాయేలీయులకు యావె నియామక కాలములను తెలియజెప్పెను.

## యెహోషువ 5:10-12

ఇశ్రాయేలీయులు గిల్గాలులో దిగి ఆ నెల పదునాలుగవ తేదిని సాయంకాలమన యెరికో మైదానములో పస్కాపండుగను ఆచరించిరి. పస్కా పోయిన మరునాడు వారు ఈ దేశపు పంటను తినిరి. ఆదినమందే వారు పొంగకయు వేచబడియున్న భక్ష్యములను తినిరి. మరునాడు వారు ఈ దేశపు పంటను తినుచుండగా మన్నా మానిపోయెను; అటుతరువాత ఇశ్రాయేలీయులకు మన్నా దొరకకపోయెను. ఆసంవత్సరమున వారు కానానుదేశపు పంటను తినిరి.

| నీసాన్ 14<br>పస్కా | నీసాన్ 15<br>పు.రొ.ప-1 | నీసాన్ 16<br>పు.రొ.ప-2 | నీసాన్ 17<br>పు.రొ.ప-3 | నీసాన్ 18<br>పు.రొ.ప-4 | నీసాన్ 19<br>పు.రొ.ప-5 | నీసాన్ 20<br>పు.రొ.ప-6 | నీసాన్ 21<br>పు.రొ.ప-7 |
|---|---|---|---|---|---|---|---|
| రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు | రాత్రి పగలు |
| | పరిశుద్ధ సమాజపు దినము | | | | | | పరిశుద్ధ సమాజపు దినము |

| 1వ దినము<br>యోమ్ రిషోన్<br>(ఆదివారము) | 2వ దినము<br>యోమ్ షనీ<br>(సోమవారము) | 3వ దినము<br>యోమ్ షెనీ<br>(మంగళవారము) | 4వ దినము<br>యోమ్ రెవీ<br>(బుధవారము) | 5వ దినము<br>యోమ్ కమిషి<br>(గురువారము) | 6వ దినము<br>యోమ్ షెషి<br>(శుక్రవారము) | 7వ దినము<br>యోమ్ సబ్బాత్<br>(శనివారము) |
|---|---|---|---|---|---|---|
| | | | | | | నీసాన్ 14 పస్కా<br>విశ్రాంతిదినము |
| 1<br>నీసాన్ 15<br>పనను అల్లాడించు దినము | 2<br>నీసాన్ 16 | 3<br>నీసాన్ 17 | 4<br>నీసాన్ 18 | 5<br>నీసాన్ 19 | 6<br>నీసాన్ 20 | 7<br>నీసాన్ 21<br>1వ వారపు విశ్రాంతి దినము |
| 8<br>నీసాన్ 22 | 9<br>నీసాన్ 23 | 10<br>నీసాన్ 24 | 11<br>నీసాన్ 25 | 12<br>నీసాన్ 26 | 13<br>నీసాన్ 27 | 14<br>నీసాన్ 28<br>2వ వారపు విశ్రాంతి దినము |
| 15<br>నీసాన్ 29 | 16<br>నీసాన్ 30 | 17<br>జీవ్ 1 | 18<br>జీవ్ 2 | 19<br>జీవ్ 2 | 20<br>జీవ్ 4 | 21<br>జీవ్ 5<br>3వ వారపు విశ్రాంతి దినము |
| 22<br>జీవ్ 6 | 23<br>జీవ్ 7 | 24<br>జీవ్ 8 | 25<br>జీవ్ 9 | 26<br>జీవ్ 10 | 27<br>జీవ్ 11 | 28<br>జీవ్ 12<br>4వ వారపు విశ్రాంతి దినము |
| 29<br>జీవ్ 13 | 30<br>జీవ్ 14 | 31<br>జీవ్ 15 | 32<br>జీవ్ 16 | 33<br>జీవ్ 17 | 34<br>జీవ్ 18 | 35<br>జీవ్ 19<br>5వ వారపు విశ్రాంతి దినము |
| 36<br>జీవ్ 20 | 37<br>జీవ్ 21 | 38<br>జీవ్ 22 | 39<br>జీవ్ 23 | 40<br>జీవ్ 24 | 41<br>జీవ్ 25 | 42<br>జీవ్ 26<br>6వ వారపు విశ్రాంతి దినము |
| 43<br>జీవ్ 27 | 44<br>జీవ్ 28 | 45<br>జీవ్ 29 | 46<br>సీవాన్ 1 | 47<br>సీవాన్ 2 | 48<br>సీవాన్ 3 | 49<br>సీవాన్ 4<br>7వ వారపు విశ్రాంతి దినము |
| 50<br>సీవాన్ 5<br>ప్రథమ ఫలముల పండుగ | | | | | | |

## యెరూషలేములో (మొదటి శతాబ్దంలో) క్రైస్తవులు ఎక్కడ?

మెస్సీయ సువార్త సేవ ప్రారంభం చేసిన దగ్గర నుండి మ్రానుపై మరణించు వరకూ కొన్నివేలమందికి ఆయన రక్షణ మార్గమును స్వస్థతను, పరలోక రాజ్యమర్మములను వివరించిననూ ఆఖరికి మిగిలింది 120 మంది యూదులు మాత్రమే అ॥కార్య 1:15. మెస్సీయ తన సమాజమును కడతానని మత్తయి16:18లో చెప్పెను. అది యెరుషలేములో 120 మందితో స్థాపించబడినది. **వారంతా క్రైస్తవులు కారు, యూదులు, ఇశ్రాయేలీయులు, తర్వాత అన్యజనులు మార్పు చెందారు. వారు కూడా క్రైస్తవులు కారు.**

1. అ॥కార్య 1:15 : ఆ కాలమందు ఇంచుమించు నూట ఇరువది మంది సహోదరులు కూడియుండగా........
2. అ॥కార్య 2:41 : ఆ దినమందు (పెంతెకోస్తు పండుగ దినమున) ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి.
3. అ॥కార్య 2:47 : రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను.
4. అ॥కార్య 4:4 : వాక్యము వినిన వారిలో అనేకులు నమ్మిరి. వారిలో పురుషుల సంఖ్య యించుమించు అయిదు వేలు ఆయెను.
5. అ॥కార్య 5:14 : పురుషులను స్త్రీలును అనేకులు మరియెక్కువగ విశ్వాసులై సర్వాధికారి పక్షమున చేర్చబడిరి.
6. అ॥కార్య 6:7 : ఎలోహీం వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య బహుగా విస్తరించెను; మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి.
7. అ॥కార్య 8:5-25 : సమరయులు (అన్యజనులు) విశ్వసించిరి.
8. అ॥కార్య8:9-13-17:24: అన్యుడైన గారడీ సీమోను విశ్వసించెను.
9. అ॥కార్య 9:1-20 : బెన్యామీను గోత్రికుడైన సౌలు మార్పుచెందెను.
10. అ॥కార్య 9:31 : యూదయ, గలిలయ, సమరయ వారు మార్పు చెందిరి.
11. అ॥కార్య9:32-35 : లుద్ద, షారోను వారు మార్పు చెందిరి.
12. అ॥కార్య9:36-42 : యొప్పె పట్టణస్తులు మార్పు చెందిరి.
13. అ॥కార్య10:1-48 : అన్యుడైన కొర్నెలి, కొర్నెలి ఇంటివారు మార్పు చెందిరి.
14. అ॥కార్య 11:1 : అన్యజనులు అనేకులు మార్పు చెందిరి.
15. అ॥కార్య 11:19 : ఫినెకె, కుప్ర, అంతెయొకయలో అన్యులు సర్వాధికారి తట్టు తిరిగిరి.

16.అ॥కార్య 11:24 : బహు జనులు సర్వాధికారి పక్షమున చేరిరి.

17.అ॥కార్య 11:26 : వారు కలిసి యొక సంవత్సరమంతయు సమాజములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. **మొట్టమొదట అంతియొకయలోని శిష్యులు క్రైస్తవులనబడిరి.**

అ॥కార్య 11:26 వరకు "క్రైస్తవులు" అనే పదం ఎక్కడా కనిపించదు. ఎందుకంటే వారంతా మెస్సీయను నమ్మిన యూదులు + మెస్సీయను నమ్మిన అన్యజనులు మాత్రమే. వారంతా యావె నియామక కాలములననుసరించే సమాజములుగా కూడుకునేవారు. సమాజముగా కూడుట మానక అనే హెబ్రీ 10:24 అటులనే 1కొరింథీ 11:17,14:26 మొ॥గు కూడుట అనునది లేవీ 23వ అధ్యాయంలోని సమాజ కూడిక దినములను సూచించుచున్నది. అందువలననే మెస్సీయ మరణనంతరము సమాజము విశ్రాంతిదినమున కూడినది. లూకా 23:56. తదుపరి ఏడు విశ్రాంతిదినముల తర్వాత వచ్చే పెంతెకోస్తు పండుగకు సమాజముగా కూడిరి అ॥కార్య 2:1.

ఆది అపోస్తలుల ఆనాటి కాలంలో వారు ఉపయోగించిన గ్రంధము **ధర్మశాస్త్రము- ప్రవక్తల లేఖనములు** మాత్రమే. క్రొత్త నిబంధన గ్రంధము అప్పటికి వ్రాయబడలేదు. యషువయే మెస్సీయ అని వారు **"ధర్మశాస్త్రము -ప్రవక్తల లేఖనముల"** నుండి మాత్రమే ఎత్తి చూపిస్తూ వారికి బోధ చేసారు. మెస్సీయ మరణంతో అన్నీ కొట్టివేయబడినవని పచ్చి అబద్ధాములు బోధించుచున్న క్రైస్తవ బోధకులు అబద్ధబోధకులై యున్నారు. చూడండి. మెస్సీయ మరణానంతరము సమాజము సబ్బాతు దినమున కూడుకొనిరి. **ఆజ్ఞ చొప్పున విశ్రాంతిదినమున తీరికగా ఉండిరి లూకా 23:56.** ఇంగ్లీషులో చదువుదాం.

And they returned, and prepared spices and ointments; and rested the sabbath day according to the commandment Luk 23:56.

మెస్సీయ నీసాను 14 బుధవారం చనిపోయాడు. యోనా ప్రవచనం ప్రకారం 3 రాత్రుళ్ళు 3 పగళ్ళు (72 గంటలు) భూగర్భంలో ఉండి (యోనా 1:17 + మత్తయి 12:39,40) నీసాను 17 శనివారం సాయంత్రం అంత్యగడియలలో లేవవలసియుంది. నీసాను 17 విశ్రాంతిదినం (శనివారం) ఆజ్ఞ చొప్పున వారు విశ్రాంతిదినమున తీరికగా ఉండిరి. లూకా 23:56.

నీసాను 17 విశ్రాంతిదినం తర్వాత 7 విశ్రాంతిదినములు అయ్యితేనే గాని పెంతెకోస్తు పండుగ రాదు.

| | | |
|---|---|---|
| ***నీసాన్ 17*** | ***విశ్రాంతిదినం*** | ***లూకా 23:56*** |
| **నీసాన్ 24** | **విశ్రాంతిదినం** | **1 వ వారపువిశ్రాంతిదినము** |
| **జీవ్ 1** | **విశ్రాంతిదినం** | **2 వ వారపువిశ్రాంతిదినము** |
| **జీవ్ 8** | **విశ్రాంతిదినం** | **3 వ వారపువిశ్రాంతిదినము** |
| **జీవ్ 15** | **విశ్రాంతిదినం** | **4 వ వారపువిశ్రాంతిదినము** |
| **జీవ్ 22** | **విశ్రాంతిదినం** | **5 వ వారపువిశ్రాంతిదినము** |
| **జీవ్ 29** | **విశ్రాంతిదినం** | **6 వ వారపువిశ్రాంతిదినము** |
| **సీవాన్ 7** | **విశ్రాంతిదినం** | **7 వ వారపువిశ్రాంతిదినము** |

7 x 7 = 49+1 = 50 అంటే సీవాన్ 8వ తేది ఆదివారం. అదే పెంతెకోస్తు పండుగదినం. ఆరోజు పేతురు ప్రసంగంతో120 మందికి 3,000 మంది చేర్చబడ్డారు. అంతేగాని ఆరోజు సమాజము ఏర్పడలేదు. సమాజము ఎప్పుడో ఏర్పడినది. వారు యావె నియామక కాలములననుసరించి విశ్రాంతిదినములు పాటించుచూనే వస్తున్నారు. లేనిపక్షమున పెంతెకోస్తు పండుగ వారికి తెలియనే తెలియకూడదు. గనుక క్రైస్తవ బోధకుల అబద్ధపు మాటలు నమ్మి మోసపోకండి. "క్రైస్తవులు" అన్నదానిని పరిశీలిద్దాం! అసలు క్రీస్తు అన్న పదమే తప్పు అయినప్పుడు "క్రైస్తవులు" ఎక్కడిది? గనుక **"క్రైస్తవులు"** అను పదము నిజమైనది కాదు. క్రొత్త నిబంధన వ్రాసిన భక్తులెవరూ వారి పత్రికలలో "క్రైస్తవులకు" అని ఎక్కడా సంబోధించలేదు. లేఖనములనుండి పరిశీలించుదామా!

1. మత్తయి 1:1 — **అబ్రహాము కుమారుడగు దావీదు కుమారుడైన యషువ మెస్సీయ వంశావలి**.
2. మార్కు 1:1 — **ఎలోహీం కుమారుడైన యషువ మెస్సీయ సువార్త ప్రారంభము.**
3. లూకా 1:1-4 — **ఘనత వహించిన థెయొఫిలా,** ఆరంభమునుండి కన్నులార చూచి వాక్యసేవకులైన వారు మనకు అప్పగించిన ప్రకారము మనమధ్యను నెరవేరిన కార్యములను గూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటిని గూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని.
4. యోహాను 1:1 — **ఆదియందు వాక్యముండెను, వాక్యము ఎలోహీం యొద్ద ఉండెను**, వాక్యము ఎలోహీమై యుండెను.
5. అ॥కార్య 1:1-2 — **ఓ థెయొఫిలా**, యషువ తాను ఏర్పరచుకొనిన అపోస్తలులకు పరిశుద్ధాత్మ ద్వారా, ఆజ్ఞాపించిన తరువాత ఆయన పరమునకు చేర్చుకొనబడిన దినమువరకు ఆయన చేయుటకును బోధించుటకును ఆరంభించిన వాటినన్నిటిని గూర్చి నా మొదటి గ్రంధమును రచించితిని.
6. రోమా 1:1 — యషువ మెస్సీయ దాసుడను, అపోస్తలుడుగా నుండుటకు పిలువబడిన వాడును, ఎలోహీం సువార్త నిమిత్తము ప్రత్యేకింపబడినవాడునైన సౌలు **రోమాలో ఉన్న ఎలోహీం ప్రియులందరికి అనగా పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికందరికి** (శుభమని చెప్పి) వ్రాయునది.
7. 1 కొరింథీ 1:1,2 — ఎలోహీం చిత్తము వలన యషువ మెస్సీయ యొక్క అపోస్తలుడుగా నుండుటకు పిలువబడిన సౌలును, సహోదరుడైన సొస్తెనేసును **కొరింథులోనున్న ఎలోహీం సమాజమునకు అనగా మెస్సీయ యషువ నందు పరిశుద్ధపరచబడిన వారికిని, మనకును సర్వాధికారిగా ఉన్న మన సర్వాధికారియైన యషువ మెస్సీయ నామమున ప్రతి స్థలములో ప్రార్థించు వారికందరికిని** శుభమని చెప్పి వ్రాయునది.
8. 2 కొరింథీ 1:1 — ఎలోహీం చిత్తము వలస మెస్సీయ యషువ యొక్క అపోస్తలుడైన సౌలును,మన సహోదరుడైన తిమోతియును, **కొరింథులోనున్న ఎలోహీం సమాజమునకును, అకయ యందంతటనున్న పరిశుద్ధులకందరికిని** శుభమని చెప్పి వ్రాయునది.
9. గలతీ 1:1 — మనుష్యులమూలముగానైనను ఏమనుష్యుని వలననైనను కాక, యషువ మెస్సీయ – వలనను ఆయనను మృతులలోనుండి లేపిన తండ్రియైన ఎలోహీం వలనను అపోస్తలుడుగా నియమింపబడిన సౌలును నేనును, నాతో కూడ నున్న సహోదరులందరును **గలతీయలోనున్న సమాజములకు** శుభమని చెప్పి వ్రాయునది.
10. ఎఫెస్సీ 1:1 — ఎలోహీం చిత్తము వలన మెస్సీయ యషువ అపోస్తలుడైన సౌలు **ఎఫెసులోనున్న పరిశుద్ధులును మెస్సీయ యషువ నందు విశ్వాసులైనవారికి** శుభమని చెప్పి వ్రాయునది.
11. ఫిలిప్పీ 1:1 — ఫిలిప్పీలో ఉన్న మెస్సీయ యషువ నందలి **సకల పరిశుద్ధులకును అధ్యక్షులకును పరిచారకులకును** మెస్సీయ యషువ దాసులైన సౌలును తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది.
12. కొలస్సీ 1:1 — కొలొస్సయిలో **ఉన్న పరిశుద్ధులకు, అనగా మెస్సీయ నందు విశ్వాసులైన సహోదరులకు,** ఎలోహీం చిత్తము వలన మెస్సీయ యషువ అపోస్తలుడైన సౌలును సహోదరుడైన తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది.
13. 1 థెస్స 1:1 — తండ్రియైన ఎలోహీయందును సర్వాధికారియైన యషువ మెస్సీయ నందును ఉన్న **థెస్సలోనీకయుల సమాజమునకు** సౌలును, సిల్వానును, తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది.
14. 2 థెస్స 1:1 — తండ్రియైన ఎలోహీంయందును సర్వాధికారియై యషువ మెస్సీయ నందును ఉన్న **థెస్సలోనీకయుల సమాజమునకు** సౌలును, సిల్వానును, తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది.
15. 1 తిమోతి 1:1 — మన రక్షకుడైన ఎలోహీం యొక్కయు మన నిరీక్షణయైన మెస్సీయ యషువ యొక్కయు ఆజ్ఞ ప్రకారము మెస్సీయ యషువ యొక్క అపోస్తలుడైన సౌలు, **విశ్వాసమును బట్టి నా నిజమైన కుమారుడు తిమోతికి** శుభమని చెప్పి వ్రాయునది.
16. 2 తిమోతి 1:1 — మెస్సీయ యషువ నందున్న జీవమును గూర్చిన వాగ్దానమును బట్టి ఎలోహీం చిత్తము వలన మెస్సీయ యషువ అపోస్తలుడైన సౌలు **ప్రియకుమారుడగు తిమోతికి** శుభమని చెప్పి వ్రాయునది.
17. తీతు 1:1 — ఎలోహీం ఏర్పరచుకొనిన వారి విశ్వాసము నిమిత్తమును, నిత్యజీవమును గూర్చిన నిరీక్షణతో కూడిన భక్తికి ఆదారమగు సత్యవిషయమైన అనుభవజ్ఞానము నిమిత్తమును, ఎలోహీం దాసుడును యషువ మెస్సీయ అపోస్తలుడునైన సౌలు,**మన అందరి విశ్వాసములో నా నిజమైన కుమారుడగు తీతుకు** శుభమని చెప్పి వ్రాయునది.
18. ఫిలేమోను 1:1 — మెస్సీయ యషువ ఖైదీయైన సౌలును, **సహోదరుడైన తిమోతియును మా ప్రియుడును జతపనివాడునైన ఫిలేమోనుకును! మన సహోదరియైన అప్పియకును, తోడి యోధుడైన అర్ఖిప్పునకును, నీయింట ఉన్న సమాజమునకును** శుభమని చెప్పి వ్రాయునది.
19. హెబ్రీయులకు1:1 — **పూర్వకాలమందు నానాసమయములలోను నానా విధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన ఎలోహీం** ఈ దినముల అంతమందు కుమారునిద్వారా మనతో మాటలాడెను.
20. యాకోబు 1:1 — ఎలోహీం యొక్కయు సర్వాధికారియైన యషువ మెస్సీయ యొక్కయు దాసుడైన యాకోబు **అన్యదేశములయందు చెదరియున్న పండ్రెండు గోత్రములవారికి** శుభమని చెప్పి వ్రాయునది.
21. 1 పేతురు 1:1 — యషువ మెస్సీయ అపోస్తలుడైన పేతురు, తండ్రియైన ఎలోహీం భవిష్యద్ జ్ఞానమును బట్టి **ఆత్మ వలని పరిశుద్ధత పొందినవారై విధేయులగుటకును, యషువ మెస్సీయ రక్తము వలన ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడినవారికి, అనగా పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ, అను దేశములయందు చెదిరిన వారిలో చేరిన యాత్రికులకు** శుభమని చెప్పి వ్రాయునది.
22. 2 పేతురు 1:1 — యషువ మెస్సీయ దాసుడను, అపోస్తలుడైన సీమోను పేతురు, మన ఎలోహీం యొక్కయు రక్షకుడైన యషువ మెస్సీయ యొక్కయు నీతిని బట్టి, **మావలెనే అమూల్యమైన విశ్వాసము పొందిన వారికి** శుభమని చెప్పి వ్రాయునది.
23. 1 యోహాను 1:1 — **జీవవాక్యమునుగూర్చినది**, ఆది నుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులారా ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మాచేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము.
24. 2 యోహాను 1:1 — పెద్దనైన నేను, **ఏర్పరచబడినదైన అమ్మగారికిని ఆమె పిల్లలకును** శుభమని చెప్పి వ్రాయునది.
25. 3 యోహాను 1:1 — **పెద్దనైన నేను సత్యమును బట్టి ప్రేమించు ప్రియుడైన గాయునకు** శుభమని చెప్పి వ్రాయునది.
26. యూదా 1:1 — యషువ మెస్సీయ దాసుడును, యాకోబు సహోదరుడునైన యూదా, **తండ్రియైన ఎలోహీం యందు ప్రేమింపబడి, యషువ మెస్సీయ నందు భద్రము చేయబడి పిలువబడిన వారికి** శుభమని చెప్పి వ్రాయునది.
27. ప్రకటన 1:1 — యషువ మెస్సీయ **తన దాసులకు కనపరచుటకు ఎలోహీం ఆయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత.**

**అటులనే అపోస్తలులను, వారి ప్రసంగాలను, వారి పలుకరింపులను పరిశీలిస్తే:**

| | |
|---|---|
| 1. సహోదరులారా | అ॥కార్య 1:16 |
| 2. యూదయ మనుష్యులారా | అ॥కార్య 2:14 |
| 3. యెరూషలేములో కాపురమున్న సమస్తజనులారా | అ॥కార్య 2:14 |
| 4. ఇశ్రాయేలు వారలారా | అ॥కార్య 2:22 |
| 5. సహోదరులారా | అ॥కార్య 2:29 |
| 6. ఇశ్రాయేలు వంశమంతయూ | అ॥కార్య 2:36 |
| 7. సహోదరులారా | అ॥కార్య 2:37 |
| 8. ఇశ్రాయేలీయులారా | అ॥కార్య 3:12 |
| 9. సహోదరులారా | అ॥కార్య 3:17 |
| 10. ప్రజల అధికారులారా, పెద్దలారా | అ॥కార్య 4:9 |
| 11. ఇశ్రాయేలు ప్రజలందరూ | అ॥కార్య 4:10 |
| 12. సహోదరులారా | అ॥కార్య 6:3 |
| 13. సహోదరులారా, తండ్రులారా | అ॥కార్య7:2 |
| 14. ముష్కరులారా | అ॥కార్య 7:51 |
| 15. సౌలు సహోదరుడా | అ॥కార్య 9:17 |
| 16. ఇశ్రాయేలీయులారా | అ॥కార్య 13:17 |
| 17. ఎలోహీంకి భయపడువారలారా | అ॥కార్య 13:17 |
| 18. సహోదరులారా, అబ్రహాము వంశస్తులారా | అ॥కార్య 13:26 |
| 19. ఎలోహీంకి భయపడువారలారా | అ॥కార్య 13:26 |
| 20. సహోదరులారా | అ॥కార్య 13:38 |
| 21. సహోదరులారా | అ॥కార్య 15:7,13,23 |
| 22. సహోదరులారా, తండ్రులారా | అ॥కార్య 22:1 |
| 23. సహోదరులారా | అ॥కార్య 23:5 |
| 24. అగ్రిప్పరాజా | అ॥కార్య 26:2,27 |
| 25. ఘనతవహించిన ఫేస్తూ | అ॥కార్య 26:25 |
| 26. అయ్యలారా | అ॥కార్య 27:21,25 |
| 27. సహోదరులారా (యూదులలో ముఖ్యులు) | అ॥కార్య 28:17 |

అని అన్నారే గాని, క్రైస్తవులారా అని గాని, క్రీస్తునందలి ప్రియ విశ్వాసులారా అని గాని, యేసుబాబు బిడ్డలారా అని గాని, ప్రభువునందు ప్రియమైన సహోదరులారా అని గాని వారు సంబోధించినట్లు పై లేఖనములలో కనబడవు. ఎందుకంటే వారికి "క్రీస్తు – క్రైస్తవులు" అనే పదములు తెలియవు.

అ॥కార్య 11:26లోని "క్రైస్తవులు" అనే పదం మొట్టమొదటి అన్యదేశమైన సిరియా దేశంలోని అంతియొకయలో పిలిచినట్లు మనం చూస్తాము. యషువ మెస్సీయ పుట్టిన, పెరిగిన, చనిపోయిన దేశమైన ఇశ్రాయేలు దేశంలో మొదటి శతాబ్దంలో ఎవరూ "క్రైస్తవులు"గా పిలువబడలేదు. అపోస్తలుల పరిచర్యలలోగాని, వ్రాతలలోగాని పలకరింపులలోగాని "క్రైస్తవులు" అనే మాట ఉపయోగించలేదు. అయితే ఈ పదం ఎలా వచ్చింది? ఎవరు దీనిని ప్రవేశపెట్టారు అనేది వచ్చే సంచికలో చూద్దాం!

## సత్యాన్వేషులకు శుభవార్త

మతశాఖలలో బంధించబడి సత్యమునెరుగక ఉన్న సహోదరుల ఉపయోగార్ధ నిమిత్తమై మేము ఒక వెబ్‌సైట్‌ను నిర్మించాము. అందులో సత్యమునకు సంబంధించిన అనేక బైబిలు అంశములు పొందుపరచుట జరిగినది. ఒక క్రమమైన పద్ధతిలో ఆ అంశములను మీరు చదివిన యెడల ఎంతో జ్ఞానమును పొందుకోగలరు. అబద్ధబోధలనుండి మిమ్మును మీరు రక్షించుకోగలరు. అంతే కాకుండా మీ ప్రశ్నలు, సందేహాలు, విమర్శలు, వాదములు మొదలగు వాటి నిమిత్తము ఒక ఫోరం పెట్టుట జరిగినది. అందులో మీరడిగే వాటన్నిటికి సమాధానములు దొరకును. గనుక సత్యాన్వేషులైన మీరు మతశాఖ పక్షపాత ధోరణి వదలి సత్యమును అన్వేషించదలచినచో నేడే మన వెబ్‌సైట్(**www.aotle-india.org**)ను దర్శించండి. అటులనే సత్యమునకై పోరాటం యాహూ గ్రూప్స్ ఫోరంలో కూడా చేరి మీ ప్రశ్నలు, సందేహాలు, విమర్శలు, వాదములు మొదలగునవి మాతో పంచుకోండి. సత్యమునకై పోరాటం యాహూ గ్రూప్స్ ఫోరంలో చేరదలచుకొనువారు మన వెబ్‌సైట్( **intro**) దాటి (**Home**)పేజీలో ఉన్న (**Satyamunakai Poratam Group**) ఫీల్డ్‌లో మీ ఇ-మెయిల్ ఐడి టైప్ చేసి సబ్‌స్క్రైబ్ చేసుకుని జాయిన్ అవ్వవచ్చును. మీకు మా గూర్చి సదభిప్రాయము ఉంటేనే జాయిన్ అవ్వండి, లేనిపక్షమున వద్దు. మేము మతపరమైన గొడవలకు చాలా దూరంగా ఉండే వ్యక్తులము.

ఎడిటర్ & పబ్లిషర్
**– బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ**



**Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma.**
**All rights reserved**